Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets

ఆదివారం 02-11-2025 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :151 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్


## దిల్లీ పేరు మార్పునకు పెరుగుతోన్న డిమాండ్లు



దేశ రాజధాని దిల్లీ పేరును మార్చాలనే డిమాండ్లు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఇటీవల దాని పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చాలంటూ విశ్వహిందూ పరిషద్ (వీహెచ్‌పీ) డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ అంశంపై భాజపా ఎంపీ ప్రవీణ్ ఖండేల్‌వాలా కూడా కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు లేఖ రాశారు.
దిల్లీ పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చడం ద్వారా అది చారిత్రక, సాంస్కృతిక, నాగరికత మూలాలను ప్రతిబింబిస్తోందన్నారు. ఈక్రమంలో పాత దిల్లీ రైల్వేస్టేషన్, అంతర్జాతీయ విమానాశ్రయాల పేర్లను కూడా మార్చాలని డిమాండ్ చేశారు. దేశ రాజధానిలో పాండవుల విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. దేశంలోని ఇతర చారిత్రక నగరాలైన ప్రయాగ్‌రాజ్, అయోధ్య, ఉజ్జయిని, వారణాసి వంటివి వాటి మూలాలకు అనుగుణంగా ఉన్నాయన్నారు. అలాంటప్పుడు దిల్లీ ఎందుకు అలా ఉండకూడదని ఆయన ప్రశ్నించారు. ఈ మార్పు భావితరాల వారికి భారత చరిత్ర, సంస్కృతి, పాండవుల నీతి, ధర్మాన్ని తెలియజేస్తుందన్నారు. ఈ లేఖను అమిత్ షా తో పాటు దిల్లీ సీఎం రేఖాగుప్తా, ఇతర మంత్రులకు కూడా పంపించినట్లు ప్రవీణ్ పేర్కొన్నారు. పేజి 2లో

## కాశీబుగ్గలో తొక్కిసలాట..

## ప్రధాని మోదీ దిగ్భ్రాంతి



- ప్రదేశం: శ్రీకాకుళం జిల్లా, కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయం.
- సందర్భం: ఏకాదశి సందర్భంగా భక్తులు భారీగా ఆలయానికి పోటెత్తారు.
- ప్రమాదం: ఈ కారణంగా తొక్కిసలాట చోటుచేసుకుంది.



2లో

# శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ఘోరం




### స్థానిక వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట

- ఏకాదశితో భారీగా తరలివచ్చిన భక్తులు
- 9మంది మృతి..పలువురికి గాయాలు
- క్షతగాత్రలను ఆస్పత్రికి తరలించి చికిత్స
- ఘటనపై తీవర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు
- కాశీబుగ్గకు చేరుకున్న మంత్రి అచ్చన్నాయుడు

పేజి 2లో



## తొక్కిసలాట ఘటనపై పవన్ దిగ్భ్రాంతి

### క్షతగాత్రుకలు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం దగ్గర చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. పేజి 2లో

## మూడేళ్ల కాలంలో జూబ్లీహిల్స్ సమస్యలు పరిష్కరిస్తాం: మంత్రి పొంగులేటి



2లో



## తొక్కిసలాట ఘటన.. కాశీబుగ్గ వెళ్లనున్న మంత్రి నారా లోకేశ్

శ్రీకాకుళం: కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదం నేపథ్యంలో కాశీబుగ్గకు మంత్రి నారా లోకేశ్ వెళ్లనున్నారు. అక్కడి పరిస్థితిని సమీక్షించనున్నారు.

పేజి 2లో



## స్వేచ్ఛ పేరుతో ట్రోల్స్, విద్వేషపూరిత వ్యాఖ్యలు సరికాదు: జస్టిస్ ఎన్వీ రమణ

అమరావతి: రాజధాని అమరావతి కోసం పోరాటం చేసిన రైతులకు న్యాయం చేసే క్రమంలో న్యాయమూర్తులు కూడా ఇబ్బందులకు గురయ్యారని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అలాంటి క్లిష్ట సందర్భాల్లో న్యాయమూర్తులు, న్యాయవాదులు రాజ్యాంగానికి అనుగుణంగా పనిచేశారని గుర్తు చేశారు. మరోవైపు కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట ఘటన నేపథ్యంలో ఘటనాస్థలికి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హుటాహుటిన బయలుదేరారు. పేజి 2లో


## సమయపాలన పాటించని సిబ్బందిపై మంత్రి తుమ్మల ఆగ్రహం



2లో

## రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి..

### కెనడా హైకమిషనర్‌ను కోరిన సీఎం రేవంత్‌రెడ్డి



- చర్చించిన రంగాలు: ఐటీ, ఫార్మా, ఏరో స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యంపై చర్చించారు.
- సీఎం విజ్ఞప్తి: తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌ను కోరారు.
- అవకాశాలు: స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌లో పెట్టుబడులకు అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.
- సీఎం వివరణ: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ముఖ్యమంత్రి కెనడా హైకమిషనర్‌కు వివరించారు.

2లో

## అద్భుతానికి అడుగు దూరంలో..

# టీమ్‌ఇండియా!

ఆసీస్ గండాన్ని దాటి టీమ్‌ఇండియా. సెమీస్ నుంచి ప్రపంచకప్ ఫైనల్‌కు చేరుకుంది. సెమీఫైనల్లో కొండంత లక్ష్యాన్ని (339) ఛేదించి.., దక్షిణాఫ్రికాతో తుదిపోరుకు సిద్ధమైంది. టోర్నీలో మొదట తడబాటుకు గురైనా.. తర్వాత తేరుకొని.. ఆఖరుకు ఫైనల్‌కు చేరుకున్న టీమ్‌ఇండియా ప్రస్థానం థ్రిల్లర్ సినిమాను తలపించింది. ఇక క్లైమాక్స్‌లో కప్ కొట్టి.. శుభం కార్డు వేయడమే తరువాయి.



2లో

# సంపాదకీయం

## మురికితనం కరుకుతనం పాలైన మేధ

తొలి ప్రేమ నవ యవ్వన కాలాన్ని దాటదు. తరుణప్రాయంలో అంకురించిన మేధా ఆసక్తులు తాత్కాలికమైనవి కాక జీవితపర్యంతం వర్ధిల్లడం కద్దు. అటవీ సామాజికుల చరిత్రకారునిగా నేను నా విద్వత్ వృత్తి జీవితానికి శ్రీకారం చుట్టాను. బ్రిటిష్ వలసపాలనలో మొరటుగా ధ్వంసమైన జీవితాలు వారివి. క్రమంగా నా ఆసక్తులు, పరిశోధనలు, రచనా వ్యాసంగాలు విభిన్న అంశాల వైపుగా వికసించాయి. అయినప్పటికీ నేను తొట్టతొలుత సాగుచేసిన మేధా క్షేత్రంతో నా అనుబంధాన్ని కొనసాగిస్తూ వస్తున్నాను. నిజానికి గత వారం రోజులూ ఒక యువ పరిశోధకుడి డాక్టొరల్ థీసిస్ చదువుతూ గడిపాను. ఇప్పుడు జార?ండ్ రాష్ట్రంగా విలసిల్లుతున్న ప్రాంతాల సామాజిక, పర్యావరణ చరిత్రను శోధించిన సిద్ధాంత వ్యాసమది. అది నన్ను బాగా ప్రభావితం చేసింది. ఎంతగా అంటే ఈ కాలమ్‌లో దాని గురించి రాసి తీరాలనే బలీయమైన ప్రేరణను నాలో పాదుకొల్పింది. బ్రిటిష్ పాలనలో సింగ్‌భూమ్ ప్రాంతంలోని ఆదివాసీ సమాజంలో సంభవించిన పరివర్తనల పూర్వాపరాలను ఆ థీసిస్ విశ్లేషించింది. ఈస్టిండియా కంపెనీ క్రమంగా ఆ ప్రాంతంపై సైనిక, పాలనాపరమైన నియంత్రణను సాధించిన వైనాన్ని తొలుత వివరించింది. ఆ తరువాత ఆ ప్రాంత ప్రాకృతిక ఆవరణాన్ని, ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను వలసపాలన ఎలా పునర్వ్యవస్థీకరించిందో పేర్కొంది. వలసపాలకుల అటవీ విధానం వ్యాపార ప్రయోజనాలకు ఇచ్చిన ఎనలేని ప్రాధాన్యం, కొత్త పాలకులతో సంప్రతింపుల బాధ్యతలు నిర్వర్తించే గ్రామ పెద్ద హోదాలో చోటు చేసుకున్న మార్పులు, తమ జీవితాలలో వలసపాలన తెస్తున్న మార్పులపట్ల ఆదివాసుల ప్రతిస్పందనలు మొదలైన అంశాలను ఆ థీసిస్ విపులంగా స్పృశించింది. పర్యావరణం, సమాజం, రాజకీయాలపై దృష్టిని కేంద్రీకరిస్తూ మేధా చరిత్రపై కూడా తగు శ్రద్ధ చూపిన అధ్యయనమది. సింగ్‌భూమ్ గిరిజనులపై యూరోపియన్ అధికారుల, భారతీయ మానవ శాస్త్రవేత్తల మేధా కృషిని నిశితంగా విశ్లేషించింది. ఈ యువ చరిత్రకారుని పరిశోధనా కృషిలో ఆరు విశిష్ట వైదుష్య లక్షణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొదటిది%–% జార?ండ్, విశాల భారత ప్రాంతాల ఆదివాసుల జీవనరీతులపై గతించిన కాలంలో విఖ్యాతులు, విస్మృతులు వెలయించిన రచనలపై సమగ్ర సాధికారతబీ రెండోది%–% విస్తృత శ్రేణి ప్రాథమిక ఆధారాలను కనుగొని, ఉపయోగించుకున్న సమర్థత. జాతీయ, రాష్ట్ర, జిల్లా ఆర్కైవ్‌లలో లభించే సమాచారాన్ని ఈ పరిశోధకుడు కూలంకషంగా అధ్యయనం చేసిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి.

అలాగే శతాధిక సంవత్సరాల క్రితం ప్రచురితమైన పుస్తకాలు, వ్యాసాలను కూడా విస్తృతంగా సంప్రతించాడుబీ మూడోది%–% పరిశోధిస్తున్న ప్రాంతంలో క్షేత్ర కృషి ద్వారా అనుబంధ జ్ఞానాన్ని సముపార్జించేందుకు సుముఖత. 'ఒక చరిత్రకారుడికి మందమైన నోట్‌బుక్‌తో పాటు మందమైన బూట్లు కూడా అవసరం' అన్న ఫ్రెంచ్ చరిత్రకారుడు మార్క్ బ్లాచ్ (1866%–%1944) సూక్తిని ఈ యువ విద్వజ్జుడు మనసా, కర్మణా పాటించాడు (గతాన్ని సమగ్రంగా, విశ్వసనీయంగా అర్థం చేసుకోవడానికి ప్రపంచంలో కఠినమైన, ఆచరణాత్మక పనిబీ శ్రద్ధాయుతమైన, కఠిన మేధో ప్రయత్నం రెండూ అవసరమని మార్క్ బ్లాచ్ ప్రవచించారు)బీ నాల్గవది%–% తన వాదనలకు మద్దతుగా ప్రాథమిక ఆధారాల నుంచి స్ఫుటమైన, భావస్ఫోరకమైన ఉటంకింపులపై పరిపూర్ణ శ్రద్ధ పెట్టాడుబీ ఐదవది%–% తన విశ్లేషణాత్మక అధ్యయనాలను స్పష్టమైన, సూటియైన, ఆకర్షణీయమైన వచనంలో రాశాడు. ఎక్కడా ప్రత్యేక పరిభాషను ఎక్కువగా ఉపయోగించలేదుబీ ఆరవది%–% బహుళ దృక్కోణాలను అంగీకరించే వివరణాత్మక విశ్లేషణ. వాదనల సూక్ష్మ విస్తరణ ప్రశస్తంగా ఉన్నది. వలసపాలనాయుగ అధికారులు, వర్తమాన ఆదివాసీహక్కుల కార్యకర్తలలో సాధారణంగా ద్యోతకమవుతుండే గతానుగతిక భావాలను ఈ యువ పరిశోధకుడు పునరుక్తం చేయలేదు. నాటి వలస పాలకులకు వ్యతిరేకంగా ప్రజ్వరిల్లిన ఆదివాసీ తిరుగుబాట్లు, ప్రస్తుత కాలపు ఆందోళనలు, ఉద్యమాల మధ్య ఉన్న ఘటనాత్మక సామ్యాలు, సూత్రబద్ధమైన సంబంధాలపై ఆలోచనాత్మక విమర్శలు చేశాడు.

తమ ప్రశాంత, సంప్రదాయబద్ధమైన జీవితాలలో ఆధునిక రాజ్య వ్యవస్థలు పురికొల్పిన అల్లకల్లోలానికి వ్యతిరేకంగా నాడు, నేడు ఆదివాసుల తిరుగుబాట్లను సుసంబంధంగా విశ్లేషించాడు. ఆసేతుహిమాచలం 500కు పైగా ఉన్న ఆదివాసీ సమూహాల జీవన రీతులలో విస్తారమైన వైవిధ్యాన్ని విస్మరించి సమస్త వనవాసీలను ఒక సజాతీయ

## అద్భుతానికి అడుగు దూరంలో..

# టీమ్ఇండియా!

మొదటి పేజీ తరువాయి

**ఉత్సాహంతో ఒకరు.. ఆనందంతో మరొకరు!**

మహిళల ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం (నవంబరు 2) నవీముంబయి వేదికగా జరగనుంది. తుదిపోరులో టీమ్ఇండియా.. దక్షిణాఫ్రికాతో తలపడనుంది. సెమీఫైనల్‌లో ఆసీస్‌ను మట్టి కరిపించిన ఉత్సాహంతో టీమ్ఇండియా.. ఇంగ్లాండ్‌పై 125 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన ఆనందంలో దక్షిణాఫ్రికా ఫైనల్‌లోకి అడుగుపెట్టాయి. అయితే ఈ రెండు జట్లలో ఏది గెలిచినా.. ఆ టీమ్ తొలిసారి వన్డే వరల్డ్‌కప్‌ను కైవసం చేసుకున్నట్లవుతుంది.

**టీమ్ఇండియాదే పై చేయి!**

టీమ్ఇండియా, దక్షిణాఫ్రికా జట్లు వన్డేల్లో ఇప్పటివరకు 34 సార్లు తలపడ్డాయి. టీమ్ఇండియా 20 సార్లు విజయం సాధిస్తే, దక్షిణాఫ్రికా 13 సార్లు గెలిచింది. ఒక మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. అయితే.. ప్రస్తుత వరల్డ్ కప్‌లో (2025) అక్టోబర్ 9న విశాఖపట్నం వేదికగా ఇరుజట్లకు జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆ పోరులో తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా 49.5 ఓవర్లలో 251 పరుగులకు ఆలౌటైంది. దక్షిణాఫ్రికా జట్టు 48.5 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 252 పరుగులు చేసింది.

**భారత జట్టు బలంగా ఉంది..**

ప్రస్తుతం టీమ్ఇండియా కూర్పు బాగుంది. ఓపెనర్ స్మృతి మంధాన మంచి టచ్‌లో ఉంది. ఆమె ఇప్పటివరకు టోర్నీలో ఎనిమిది మ్యాచుల్లో 389 పరుగులు చేసింది. ఇందులో ఒక సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. దురదృష్టవశాత్తూ గాయానికి గురైన ప్రతీక రావల్ జట్టుకు దూరమైంది. ఆమె స్థానంలో షెఫాలీ వర్మ వచ్చింది. సెమీస్‌లో ఆమె పెద్దగా పరుగులు చేయనప్పటికీ.. క్రీజులో ఉన్నంతవరకు మంచి రిథమ్‌లోనే కనిపించింది. 'లేడీ సెహ్వాగ్'గా పేరున్న ఆమె ఫైనల్‌లో సౌతాఫ్రికాపై విజృంభించే అవకాశం ఉంది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ కూడా ప్రస్తుత వరల్డ్‌కప్‌లో రాణిస్తోంది. ఇప్పటి వరకు ఏడు ఇన్నింగ్స్‌లో ఆమె 240 పరుగులు చేసింది. ఇందులో రెండు అర్ధ సెంచరీలు ఉన్నాయి. మధ్యలో జట్టుకు దూరమై తిరిగి స్థానాన్ని దక్కించుకున్న జెమీమా రోడ్రిగ్స్ సెంచరీతో ఫామ్‌లోకొచ్చింది. ఆ శతకంతో ఆమె సెమీస్‌లో ఆసీస్‌పై టీమ్ఇండియా నెగ్గడంలో కీలకపాత్ర పోషించింది. బౌలింగ్ విభాగంలోనూ టీమ్ఇండియా బలంగానే కనిపిస్తోంది. దీప్తిశర్మ, శ్రీచరణి, క్రాంతి గౌడ్, స్నేహ్ రాణా, ఆల్‌రౌండర్ అమన్ జ్యోత్ కౌర్‌తో బౌలింగ్ యూనిట్ సమతూకంగా ఉంది.

**తక్కువగా అంచనా వేయలేం..**

సౌతాఫ్రికా కెప్టెన్, ఓపెనర్ బ్యాటర్ లారా వోల్వార్ట్ ఈ టోర్నీలో భీకరమైన ఫామ్‌లో ఉంది. ఆమె 8 ఇన్నింగ్స్‌లో 470 పరుగులు సాధించి, అత్యధిక రన్స్ చేసిన బ్యాటర్ల జాబితాలో మొదటిస్థానంలో ఉంది. ఇప్పటివరకు ఆమె మూడు హాఫ్ సెంచరీలు, ఒక భారీ సెంచరీ (169) సాధించింది. అలాగే తజ్మిన్ బ్రిట్స్, మారిజాన్ కాప్, నాడిన్ డి క్లెర్క్ మంచి టచ్‌లో ఉన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో వీరిని ఎక్కువ పరుగులు చేయనీయకుండానే త్వరగా టీమ్ఇండియా క్రికెటర్లు పెవిలియన్‌కు పంపాల్సి ఉంటుంది. ఏమాత్రం అవకాశం చిక్కినా వీరు మన నుంచి మ్యాచ్‌ను దూరంగా

# శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ఘోరం

మొదటి పేజీ తరువాయి

శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో ఘోరం జరిగింది. కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు మృతి చెందారు. కార్తీక మాసం ఏకాదశి శనివారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. ఈ సమయంలో అకస్మాత్తుగా జనసందోహం పెరగడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ తొక్కిసలాటలో పలువురు భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో ఆలయ పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతుంది. పోలీసులు సంఘటన జరిగిన ఆలయానికి చేరుకుని పరిస్థితిని నియంత్రించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఉందా అనే దానిపై కూడా దర్యాప్తు కొనసాగుతుంది. ఈ తొక్కిసలాట ఘటనపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరా తీశారు. అయితే, తిరుమలలో దర్శనం కాలేదని సొంతంగా పండా కుటుంబం పదేళ్ల క్రితం 12 ఎకరాల భూమిలో ఈ కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈరోజు కార్తీకమాసంలో వచ్చే ఏకదశి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రావడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో రెయిలింగ్ ఊడిపోయివడంతో కిందపడ్డారు. దీంతో పిల్లలతో సహా తొమ్మిది మంది చనిపోయారు. ఆలయం దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఘటనాస్థలిలో సహాయచర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 8 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. సుమారు 25 మంది గాయపడినట్లు సమాచారం. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులను వై.చిన్నమ్మ, ఆర్.విజయ, ఎం.నేలమ్మ, డి.రాజేశ్వరి, సీహెచ్ పశోధామిగా గుర్తించారు. మరికొందరి వివరాలు తెలియాల్సి ఉంది.శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచివేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. 'ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించా లని అధికారులను ఆదేశించాను. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించా ల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరాను' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ (ట్వీట్టర్) వేదికగా స్పందించిన ఆయన.. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన తనను బాగా కలచివేసింది.. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. ఈ తొక్కిసలాటలో గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయ తొక్కిలాట దుర్ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన గురించి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందచేయాలని అధికారులకు ఆదేశాం.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలగా అండగా ఉంటుందని హోం మంత్రి అనిత హామీ ఇచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన కలచివేసింది. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి మేలైన సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించాననని అన్నారు. ఆలయ తొక్కిసలాట ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నాలుగేళ్ల క్రితం ఈ ఆలయ నిర్మాణాన్ని ధర్మకర్త హరిముకుంద్‌పండా ప్రారంభించారు. 12 ఎకరాల సొంత భూమిలో ఈ ఆలయ నిర్మాణం జరిగింది. సుమారు రూ.20 కోట్లతో దీనిని నిర్మించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో మే నుంచి దర్శనాలు ప్రారంభమయ్యాయి. ప్రతి శనివారం ఈ ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తారు.

# కాశీబుగ్గలో తొక్కిసలాట..

మొదటి పేజీ తరువాయి

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన జరగడం విచారకరమని సోషల్ మీడియా వేదికగా స్పందించారు .

"ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలో గల వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన బాధాకరం. తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన వారి గురించే నా ఆలోచనంతా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా" అని మోదీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50,000 చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేస్తామని పీఎంఓ కార్యాలయం ప్రకటించింది. ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందిస్తూ.. "తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా" అని విచారం వ్యక్తం చేశారు. ఏకాదశి సందర్భంగా శనివారం వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఎక్కువమంది మహిళలు ఉన్నారని తెలుస్తోంది. సుమారు 20 మంది గాయపడినట్లు సమాచారం.

## తొక్కిసలాట ఘటన.. కాశీబుగ్గ వెళ్లనున్న మంత్రి నారా లోకేశ్

మొదటి పేజీ తరువాయి

ఆయన మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో పర్యటిస్తుండగా ఈ వార్త తెలిసింది. వెంటనే తన పర్యటన రద్దు చేసుకుని శ్రీకాకుళం పయనమయ్యారు.

అమరావతిలోని విట్ యూనివర్సిటీ ఐదో స్నాతకోత్సవంలో పాల్గొన్న జస్టిస్ ఎన్వీ రమణ .. యూనివర్సిటీలో చదివి ప్రతిభ చూపిన విద్యార్థులకు పతకాలు, పట్టాలు అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కృత్రిమ మేధ వంటి సాంకేతికత అందుబాటులోకి వచ్చినా, మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాదని అభిప్రాయపడ్డారు. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న విద్వేషపూరిత ప్రచారంపై ఆవేదన వ్యక్తం చేశారు.

అమరావతి ప్రాంతమంతా తనకు పరిచయమేనని.. దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో కృష్ణా నదిలో ఉన్న దీవుల్లో రహస్య సమావేశాలు నిర్వహించిన విషయం గుర్తు చేసుకున్నారు. ఈ గడ్డ తనను ఎంతగానో ప్రభావితం చేసిందని, ఎన్నో పాఠాలు నేర్పిందని... ఇక్కడి ప్రజల నుంచి ఎప్పుడూ స్ఫూర్తి పొందుతానని తెలిపారు. రాజధానిని నిలబెట్టుకోవటం కోసం ఈ ప్రాంత రైతులు చేసిన పోరాటాన్ని జస్టిస్ రమణ ప్రత్యేకంగా ప్రస్తావించారు. వారసత్వంగా వచ్చిన భూమిని రాజధాని కోసం త్యాగం చేసిన రైతులు... అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా రోడ్డెక్కారని, పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అమరావతి వీధుల్లో జరిగిన ఉద్యమం స్వాతంత్ర్యం తర్వాత దక్షిణ భారతదేశంలో జరిగిన అతి పెద్ద, సుదీర్ఘ పోరాటమని అభివర్ణించారు. ప్రభుత్వ యంత్రాంగాల నుంచి ఒత్తిళు వచ్చినా ఓర్పు, సహనం, నిబద్ధతతో వెనుకడుగు వేయని అమరావతి రైతుల ధైర్యానికి వందనం చేస్తున్నట్లు చెప్పారు. న్యాయవ్యవస్థపై నమ్మకం ఉంచిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యాంగ విలువలను కాపాడే క్రమంలో న్యాయమూర్తులు ఒత్తిళ్లు, వేధింపులు ఎదుర్కొన్నారని... కొందరు బదిలీ అయ్యారని, సంబంధం లేకపోయినా రాజకీయ కుట్రలకు బలయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. బాధ్యతగా పని చేయటం కూడా కొన్నిసార్లు వ్యక్తిగతమైన బాధగా మిగిలిపోతుందన్నారు.

పాలన అనేది నిరంతర ప్రక్రియ అని, అధికారం మారినప్పుడు విధానాల్ని మార్చటం తప్పని జస్టిస్ రమణ స్పష్టం చేశారు. అలా చేస్తే వృద్ధి ఆగిపోవటంతో పాటు ప్రజలు ఇబ్బందులు పడతారని తెలిపారు. అధికార వ్యవస్థను ప్రతీకార రాజకీయాల కోసం ఉపయోగించకూడదని వ్యాఖ్యానించారు. దేశంలో న్యాయపాలన ఉన్నప్పుడు మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి, క్వాంటం టెక్నాలజీ వంటి అంశాలపైనా జస్టిస్ రమణ మాట్లాడారు. విట్ వంటి సంస్థలు కూడా గత ఐదేళ్లు ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాయని తెలిపారు. నేటి సమాచార యుగంలో సైతం ఖచ్చితమైన సమాచారం పొందడం కష్టంగా మారిందని వ్యాఖ్యానించారు. వార్తల వక్రీకరణ, పార్టీలకు అనుగుణంగా పనిచేసే మీడియా ప్రజాస్వామ్యానికి హానికరమన్నారు. స్వేచ్ఛ పేరుతో సామాజిక మాధ్యమాల్లో ప్రతి అంశాన్ని ట్రోల్ చేయటం, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయటం, మానసిక వేదనకు గురిచేయటం సరికాదన్నారు.

సమాచార సృష్టి పేరుతో అత్యల్ప స్థాయికి దిగజారిపోయామని ఆవేదన వెలిబుచ్చారు. సోషల్ మీడియాకు బానిసలైన వారు డిజిటల్ ప్రపంచం నుంచి బయటకు రాలేకపోతున్నారన్నారు. కంటెంట్ నిజస్వరూపం ఇప్పుడు సమస్యగా మారిందని... ఫోటోలు, వీడియోలు మార్ఫింగ్ చేయటం, డీప్ ఫేక్ వంటి సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ఇలాంటి సమయంలో బాధితులకు సాయం చేసే సమర్థమైన న్యాయ యంత్రాంగం లేదని, ఆన్ లైన్‌ను

## తొక్కిసలాట ఘటనపై పవన్ దిగ్భ్రాంతి

మొదటి పేజీ తరువాయి

కార్తీక మాసంలోని ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న క్రమంలో తొక్కిసలాట జరగడంతో తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను.. ఈ విషాదకర ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను.. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టం చేశాం.. సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగానికి ప్రభుత్వం దిశానిర్దేశర చేసింది.. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఉప ముఖ్యమంత్రి పవన్ హామీ ఇచ్చారు. ఇక, ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఈ ఆలయంలో చోటు చేసుకున్న విషాదకర ఘటనపై విచారణ చేపడుతామని పవన్ కళ్యాణ్ తెలిపారు. కార్తీక మాసంలో రాష్ట్రంలోని శైవ క్షేత్రాలతోపాటు, ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది.. క్యూ లైన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచిస్తున్నాను.. మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి.. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలి.. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అంచనాకు వచ్చినప్పుడు పోలీసు బందోబస్తుతో పాటు మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.ం

## రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందం భేటీ అయింది. ఐటీ, ఫార్మా, ఏరో స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యంపై చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. కెనడా హై కమిషనర్‌కు వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్ పెట్టుబడులకు అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందం భేటీ అయింది. హైదరాబాద్‌లో అమలవుతున్న ఫ్రాన్స్ ప్రాజెక్టులపై ఈ సందర్భంగా చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృందాన్ని సీఎం కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

## మూడేళ్ల కాలంలో జూబ్లీహిల్స్ సమస్యలు పరిష్కరిస్తాం: మంత్రి పొంగులేటి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఇందిరమ్మ ఇల్లు పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తామని తెలంగాణ గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా రెహమత్ నగర్‌లో పర్యటించిన మంత్రి.. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పదేళ్ల పాలనలో జూబ్లీహిల్స్‌లో భారాస ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించలేక పోయిందని ఆరోపించారు. తమ అభ్యర్థి నవీన్‌కుమార్‌ను గెలిపిస్తే.. మూడేళ్ల కాలంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. భాజపా, భారత రాష్ట్ర సమితిలను నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు.

## సమయపాలన పాటించని సిబ్బందిపై మంత్రి తుమ్మల ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఉదయం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సమయపాలన పాటించని సిబ్బందిపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. భవనాల నిర్వహణ సరిగా లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ పాటించని అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఢిల్లీ పేరు మార్పునకు పెరుగుతోన్న డిమాండ్లు

మొదటి పేజీ తరువాయి

**ఢిల్లీలో వాయుకాలుష్యంతో 15% మరణాలు**

వీహెచ్‌పీ గత నెలలో ఇలాంటి డిమాండే చేసింది. పురాతన చరిత్ర సంస్కృతితో అనుసంధానించేందుకు గాను ఢిల్లీ పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చాలని కోరింది. ఢిల్లీ సాంస్కృతిక శాఖ మంత్రి కపిల్ మిశ్రాకు వీహెచ్‌పీ ఢిల్లీ విభాగం కార్యదర్శి సురేంద్రకుమార్ గుప్తా ఈ మేరకు లేఖ రాశారు. ఈ పేరు మార్పు భారతీయ చరిత్ర, మహాభారత యుగంలోని మూలాలను ఆవిష్కరిస్తోందన్నారు.

# తెలంగాణ బిసి యువకుల, ప్రజల, మేధావుల చూపు టీ.ఆర్.పి వైపు

-తెలంగాణలో బహుజన రాజ్యం రావడం ఖాయం

-బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సోదరులారా ఏకంకండి

-రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అధిక స్థానాలలో విజయం

-టీ.ఆర్.పి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తుప్పతి బిక్షపతి కురుమ



బీసీలు ఏకమైతేనే తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాధికారం సాధ్యమవుతుందని సిద్దిపేట జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు తుప్పతి బిక్షపతి కురుమ అన్నారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో శనివారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ఏర్పాటు చేసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్నకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. తనపై నమ్మకంతో సిద్దిపేట జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం జరిగిందని, గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ప్రజా సేవ చేసిన నాకు పార్టీలో కొంతమంది నాయకులు ఇబ్బందులు సృష్టించి పార్టీకి దూరం చేయడం జరిగిందన్నారు. నేను చేసిన సేవలను గుర్తించి నాకు జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు, తీన్మార్ మల్లన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తెలంగాణ బిసి యువకులు, ప్రజలు, మేధావులు తెలంగాణ రాష్ట్రాధికార పార్టీ వైపు చూస్తున్నారని, ఇప్పటికే పార్టీలో చేరికలు భారీగా జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధిక స్థానాల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. 2028 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలో రావడానికి నాయకులు, కార్యకర్తలు పని చేయాలని సూచించారు. అందరూ కష్టపడి పనిచేయడం వలన రాష్ట్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ విజయకేతనం ఎగరవేస్తామని, బిజెపి, బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పే ఏకైక పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని అన్నారు. వివిధ పార్టీలో ఉన్న బీసీ నాయకులంతా ఏకమై తీన్మార్ మల్లన్నకు మద్దతు ఇవ్వాలని కోరుచున్నామన్నారు.

7

# స్వశక్తితో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించిన తప్పెట్ల సంధ్య

– అభినందించిన దళిత సంఘాల నాయకులు



యుపిఎస్సి కాంబైన్డ్ జియో సైన్ లో ఆల్ ఇండియా లో 29 వ ర్యాంక్ సాధించిన దళిత విద్యార్థిని తప్పెట్ల సంధ్యను దళిత సంఘాల నాయకులు పొన్నాల కుమార్ ,తుమ్మ శ్రీనువాస్,దాసరి ఏగొండ స్వామి,చిప్పల యాదగిరి లు శనివారం జగదేవ్ పూర్ మండల్ వట్టిపల్లి గ్రామంలో ఘనంగా సన్మానించటం జరిగింది.
ఈ సందర్భంగా మాట్లాడుతూ జగదేవ్ పూర్ మండల్ వట్టిపల్లి మట్టిలో పుట్టిన చదువుల తల్లి సంధ్య ఆల్ ఇండియా ర్యాంక్ సాధించటం దళిత సమాజానికి గర్వకారణమన్నారు.తల్లి లక్ష్మీ,సత్యనారయణ పెద్ద కుతూరైన సంధ్యను కూలీ పనులు చేస్తూ వట్టిపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివి అంచలంచలుగా ఎదుగుతూ ఫాండిశ్చేరి సెంట్రల్ యూనివర్సిటిలో చదివినంతరం ఓయూ యూనివర్సిటిలో పిహెచ్ డి మెదటి సంవత్సరం చదువుతూ యూనియన్ పబ్లిక్ సర్వీస్ లో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించడం పట్ల తల్లి,తండ్రల కష్టాన్ని వమ్ముచేయకుండా సాధించినందుకు దళిత సంఘాల పక్షాన మనస్ఫూర్తిగా అభినందలు తెలిపారు.
తపెట్ల సంధ్య మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పిన విధంగా బోధించు ,సమీకరించు,పోరాడు నినాదాన్ని అక్షరాల పాటించనన్నారు.విద్యార్థులకు తల్లి,తండ్రులు ఎమి ఇవ్వకున్న చదువును ఇవ్వగలిగితే ఎదైన సాధించవచ్చునని తన అభిప్రాయాన్ని తెలిఫారు.

5

# రామకోటి సంస్థ ఆధ్వర్యంలో భద్రాచల కరపత్రాలు ఆవిష్కరణ

– రామకోటి రామరాజు ఆధ్యాత్మిక సేవలు అమోఘం

– గజ్వేల్ ఏసిపి నర్సింలు

– కార్తీకమాసంలో భద్రాచలంలో ప్రత్యేక పూజలు

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని నిరంతరం రామనామాన్ని లిఖింపజెపిస్తున్న శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఆధ్వర్యంలో భద్రాచల దేవస్థానంలో కార్తీకమాసంలో జరిగే పత్యేక పూజల కరపత్రాలు శనివారం నాడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజ్వేల్ ఏసిపి నర్సింలు (అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్) పాల్గొని కర పత్రాలు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ భద్రాచల దేవస్థానంలో వైభవోపేతంగా జరిగే కార్తీకమాస ప్రత్యేక పూజలు, సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్నార వాటికి సంబందించిన కరపత్రాలు ఆవిష్కరించడం అభినందనీయం అన్నారు. రామకోటి రామరాజు చేస్తున్న నిరంతర రామభక్తి అమోగం అని కొనియాడారు. రామ నామం అమోఘమైందన్నారు. ప్రతి భక్తుడు ఆధ్యాత్మిక వైపు నడిచి మంచి మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో




సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు గాడిపల్లి అనూప్, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మరాఠి కృష్ణమూర్తి, తూర్పింటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్పు విడుదల చేయాలి

– పిడిఎస్యు తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఉడుత వేణు




తెలంగాణ అడ్డా
డివిజన్ కేంద్ర పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వేణు మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్పు ఫీజు రియంబర్స్మెంట్ 8,300 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ కూడా విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం శోచనీయం, ఒక్క జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కొరకు అజారుద్దీన్ కి మంత్రి పదవి ఇవ్వడం అనేది కాంగ్రెస్ పార్టీ అనైతికతకు నిదర్శనం విద్యార్థుల భవిష్యత్తును తాకట్టు పెట్టిన సొమ్మును జూబ్లీహిల్స్ లో ఎమ్మెల్యే మరణించిన నాటి నుండి నేటి వరకు వందల కోట్ల రూపాయలు విడుదల చేసి అభివృద్ధి పనుల పేరిట దోచుకున్నరు. అబద్దాలకోరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యాడు విద్యా భరోసా కార్డుతో మొదలుకొని అనేక అలవుగానీ హామీలతో గద్దెనెక్కి నేడు విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలో ఉన్నట్టే అంధకారంలోకి నెట్టేయడానికి ముందు వరుసలో నిలబడ్డాడు ఇలాగే జరిగితే రాబోయే రోజులలో పిడిఎస్యు విద్యార్థి సంఘం అన్ని విద్యార్థి సంఘాలతో ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడుతుందని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు అఖిల్,ఉపాధ్యక్షులు సిద్ధు,నాయకులు సాయి సందీప్,ఉదయ్ కిరణ్,బన్నీ,సాయి తదితరులు పాల్గొన్నారు....

# డైమండ్ లారీ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కిషన్ గత ఐదు రోజుల క్రితం చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న డైమండ్ లారీ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ లారీ డ్రైవర్లు కిషన్ కుటుంబ సభ్యులకు రూ.50400/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కిషన్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా డైమండ్ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ కిషన్ చనిపోవడం వారి కుటుంబానికి తీరని లోటు అని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు. మనలో ఒకడు మా తోటి డ్రైవర్ చనిపోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. కిషన్ ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైమండ్ లారీ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు నరేష్, బాలరాజు, ప్రభాకర్, సూరి, ఆసిఫ్, శంకర్, కిషన్, రజాక్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.




# ముస్లిం స్మశాన వాటికలో పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్





124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ముస్లిం స్మశాన వాటికలో వీధి దీపాల కోసం నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇరవై సిమెంట్ స్తంభాలు అమర్చే పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల భద్రత మరియు సౌకర్యం కోసం డివిజన్ పరిధిలో ఉన్న డార్క్ స్పాట్లను గుర్తించి వీధిలైట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ముస్లిం గ్రేవ్ యార్డ్ లో మొత్తం ఇరవై స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో వాటికి లైట్స్ ను అమర్చి గ్రేవ్ యార్డ్ లో వెలుగులు విరజిమ్మేల చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వీధిలైట్లు ఏర్పాటుతో చీకటి ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలు కూడా జరగకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో గ్రేవియార్డ్ జనరల్ సెక్రటరీ షౌకత్ అలీ మున్నా, చిన్న ఖాజా, ఖాజా మియా, షేక్ గౌస్, ఫిరోజ్, మహమ్మద్ గౌస్, ఖలీమ్, మహేష్, రాజు గౌడ్, గ్రేవీ యార్డ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం ప్రసాద్ కుమార్ ని కురుమూర్తి జాతరకి ఆహ్వానించిన దేవరకద్ర ఎంఎల్ఏ జీఎంఆర్





తెలంగాణ రాష్ట్రంలో అతి పురాతన ఆలయం పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెంది దేవరకద్ర నియోజకవర్గం లో కొలువైనా కురుమూర్తి స్వామి జాతర ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రత్యేకం. స్వామి వారి అలంకరణ, ఉద్దాలు ప్రఖ్యాతి గాంచిన ఈ జాతరకు రావాలని సభాపతి కలిసి ఆహ్వానించారు దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా జీఎంఆర్ మాట్లాడుతూ గత ఏడాది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం 110 కోట్లతో శంకుస్థాపన చేయగా, ఈ ఏడాది ప్రత్యేక అతిథిగా తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్, సామెల్ కార్తీక్ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి న్యాయం జరగాలంటే నవీన్ యాదవ్ ని గెలిపించాలి......


– భేరి రామచంద్ర యాదవ్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం రెహ్మత్ నగర్ డివిజన్లో బై ఎలక్షన్స్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,బీర్ల ఐలయ్య తో కలిసి ప్రచారం చేసిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ మరియు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్, అందెల కుమార్ యాదవ్, బీసీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నవీన్ యాదవ్ గెలవాలని బీసీ సంఘాలు మద్దతు తెలిపాయి. ఓటు నోటుకు పడితే మోసం కానీ ఓటు మంచి నాయకుడికి పడితే న్యాయం. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి న్యాయం జరగాలంటే కచ్చితంగా మంచి నాయకుడైన నవీన్ యాదవ్ ని గెలిపించాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ప్రజలను కోరారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందెల కుమార్ యాదవ్, సినిమా అసోసియేషన్ ఆర్టిస్ట్ లక్ష్మీనారాయణ యాదవ్, యాదవ్ సంగం రాజేష్ యాదవ్, ముదిరాజ్ సంఘం గణేష్, గౌడ సంఘం కృష్ణ, నాయి బ్రాహ్మణ సంఘం అశోక్, రజక సంఘం రాము, మేదరి మహేంద్ర సంఘం వెంకటేష్ మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొని నవీన్ యాదవ్ కు మద్దతు తెలిపినారు.



# చలో హైదరాబాద్ కు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు

చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి గారి పైన జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి పని అంజనేయులు మాదిగ ఆధ్వర్యంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో శనివారం రోజు హైదరాబాదులో జరుగుతున్న దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన ర్యాలీ కి ఎమ్మార్పీఎస్ గజ్వేల్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్నిమండలాల నుండి అధిక సంఖ్యలో తరలివెళ్లారు.



# తెలంగాణ బిసి యువకుల, ప్రజల, మేధావుల చూపు టీ.ఆర్.పి వైపు

**-తెలంగాణలో బహుజన రాజ్యం రావడం ఖాయం**
**-బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సోదరులారా ఏకంకండి**
**-రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అధిక స్థానాలలో విజయం**
**-టీ.ఆర్.పి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తుప్పతి బిక్షపతి కురుమ**



బీసీలు ఏకమైతేనే తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాధికారం సాధ్యమవుతుందని సిద్దిపేట జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు తుప్పతి బిక్షపతి కురుమ అన్నారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో శనివారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ఏర్పాటు చేసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్నకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. తనపై నమ్మకంతో సిద్దిపేట జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం జరిగిందని, గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ప్రజా సేవ చేసిన నాకు పార్టీలో కొంతమంది నాయకులు ఇబ్బందులు సృష్టించి పార్టీకి దూరం చేయడం జరిగిందన్నారు. నేను చేసిన సేవలను గుర్తించి నాకు జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు, తీన్మార్ మల్లన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తెలంగాణ బిసి యువకులు, ప్రజలు, మేధావులు తెలంగాణ రాష్ట్రాధికార పార్టీ వైపు చూస్తున్నారని, ఇప్పటికే పార్టీలో చేరికలు భారీగా జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధిక స్థానాల్లో విజయం సాధిస్తామని బీమా వ్యక్తం చేశారు. 2028 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలో రావడానికి నాయకులు, కార్యకర్తలు పని చేయాలని సూచించారు. అందరూ కష్టపడి పనిచేయడం వలన రాష్ట్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ విజయకేతనం ఎగరవేస్తామని, బిజెపి, బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పే ఏకైక పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని అన్నారు. వివిధ పార్టీలో ఉన్న బీసీ నాయకులంతా ఏకమై తీన్మార్ మల్లన్నకు మద్దతు ఇవ్వాలని కోరుచున్నామన్నారు.
7

# స్వశక్తితో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించిన తప్పెట్ల సంధ్య

**- అభినందించిన దళిత సంఘాల నాయకులు**



యుపిఎస్సి కాంబైన్డ్ జియో సైన్ లో ఆల్ ఇండియా లో 29 వ ర్యాంక్ సాధించిన దళిత విద్యార్థిని తప్పెట్ల సంధ్యను దళిత సంఘాల నాయకులు పొన్నాల కుమార్ ,తుమ్మ శ్రీనువాస్,దాసరి ఏగొండ స్వామి,చిప్పల యాదగిరి లు శనివారం జగదేవ్ పూర్ మండల్ వట్టిపల్లి గ్రామంలో ఘనంగా సన్మానించటం జరిగింది.
ఈ సందర్బంగా మాట్లాడుతూ జగదేవ్ పూర్ మండల్ వట్టిపల్లి మట్టిలో పుట్టిన చదువుల తల్లి సంధ్య ఆల్ ఇండియా ర్యాంక్ సాధించటం దళిత సమాజానికి గర్వకారణమన్నారు.తల్లి లక్ష్మి,సత్యనారయణ పెద్ద కుతూరైన సంధ్యను కూలీ పనులు చేస్తూ వట్టిపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివి అంచలంచలుగా ఎదుగుతూ పాండిశ్చేరి సెంట్రల్ యూనివర్సిటిలో చదివినంతరం ఓయూ యూనివర్సిటిలో పిహెచ్ డి మెదటి సంవత్సరం చదువుతూ యూనియన్ పబ్లిక్ సర్విస్ లో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించడం పట్ల తల్లి,తండ్రల కష్టాన్ని వమ్ముచేయకుండా సాధించినందుకు దళిత సంఘాల పక్షాన మనస్పూర్తిగా అభినందలు తెలిపారు.
తపెట్ల సంధ్య మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పిన విధంగా బోధించు ,సమీకరించు,పోరాడు నినాదాన్ని అక్షరాల పాటించనన్నారు.విద్యార్థులకు తల్లి,తండ్రులు ఎమి ఇవ్వకున్న చదువును ఇవ్వగలిగితే ఎద్దైన సాధించవచ్చునని తన అభిప్రాయాన్ని తెలిఫారు.
5

# రామకోటి సంస్థ ఆధ్వర్యంలో భద్రాచల కరపత్రాలు ఆవిష్కరణ

**- రామకోటి రామరాజు ఆధ్యాత్మిక సేవలు అమోఘం**
**- గజ్వేల్ ఏసిపి నర్సింలు**
**- కార్తీకమాసంలో భద్రాచలంలో ప్రత్యేక పూజలు**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని నిరంతరం రామనామాన్ని లిఖింపజెపిస్తున్న శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఆధ్వర్యంలో భద్రాచల దేవస్థానంలో కార్తీకమాసంలో జరిగే పత్యేక పూజల కరపత్రాలు శనివారం నాడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజ్వేల్ ఏసిపి నర్సింలు (అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్) పాల్గొని కర పత్రాలు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ భద్రాచల దేవస్థానంలో వైభవోపేతంగా జరిగే కార్తీకమాస ప్రత్యేక పూజలు, సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్నార వాటికి సంబందించిన కరపత్రాలు ఆవిష్కరించడం అభినందనీయం అన్నారు. రామకోటి రామరాజు చేస్తున్న నిరంతర రామభక్తి అమోగం అని కొనియాడారు. రామ నామం అమోఘమైందన్నారు. ప్రతి భక్తుడు ఆధ్యాత్మిక వైపు నడిచి మంచి మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో




సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు గాడిపల్లి అనూప్, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మరాఠి కృష్ణమూర్తి, తూర్పింటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్పు విడుదల చేయాలి

**- పిడిఎస్యు తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఉడుత వేణు**




డివిజన్ కేంద్ర పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వేణు మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ 8,300 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ కూడా విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం శోచనీయం, ఒక్క జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కొరకు అజారుద్దీన్ కి మంత్రి పదవి ఇవ్వడం అనేది కాంగ్రెస్ పార్టీ అనైతికతకు నిదర్శనం విద్యార్థుల భవిష్యత్తును తాకట్టు పెట్టిన సొమ్మును జూబ్లీహిల్స్ లో ఎమ్మెల్యే మరణించిన నాటి నుండి నేటి వరకు వందల కోట్ల రూపాయలు విడుదల చేసి అభివృద్ధి పనుల పేరిట దోచుకున్నరు. అబద్దాలకోరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యాడు విద్యా భరోసా కార్డుతో మొదలుకొని అనేక అలవుగానీ హామీలతో గద్దెనెక్కి నేడు విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలో ఉన్నట్టే అంధకారంలోకి నెట్టేయడానికి ముందు వరుసలో నిలబడ్డాడు ఇలాగే జరిగితే రాబోయే రోజులలో పిడిఎస్యు విద్యార్థి సంఘం అన్ని విద్యార్థి సంఘాలతో ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడుతుందని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు అఖిల్,ఉపాధ్యక్షులు సిద్ధు,నాయకులు సాయి సందీప్,ఉదయ్ కిరణ్,బన్నీ,సాయి తదితరులు పాల్గొన్నారు....

# డైమండ్ లారీ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కిషన్ గత ఐదు రోజుల క్రితం చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న డైమండ్ లారీ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ లారీ డ్రైవర్లు కిషన్ కుటుంబ సభ్యులకు రూ.50400/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కిషన్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా డైమండ్ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ కిషన్ చనిపోవడం వారి కుటుంబానికి తీరని లోటు అని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు. మనలో ఒకడు మా తోటి డ్రైవర్ చనిపోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. కిషన్ ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైమండ్ లారీ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు నరేష్, బాలరాజు, ప్రభాకర్, సూరి, ఆసిఫ్, శంకర్, కిషన్, రజాక్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం స్మశాన వాటికలో పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్





124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ముస్లిం స్మశాన వాటికలో వీధి దీపాల కోసం నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇరవై సిమెంట్ స్తంభాలు అమర్చే పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల భద్రత మరియు సౌకర్యం కోసం డివిజన్ పరిధిలో ఉన్న డార్క్ స్పాట్లను గుర్తించి వీధిలైట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ముస్లిం గ్రేవ్ యార్డ్ లో మొత్తం ఇరవై స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో వాటికి లైట్స్ ను అమర్చి గ్రేవ్ యార్డ్ లో వెలుగులు విరజిమ్మేల చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వీధిలైట్లు ఏర్పాటుతో చీకటి ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలు కూడా జరగకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో గ్రేవియార్డ్ జనరల్ సెక్రటరీ షౌకత్ అలీ మున్నా, చిన్న ఖాజా, ఖాజా మియా, షేక్ గౌస్, ఫిరోజ్, మహమ్మద్ గౌస్, ఖలీమ్, మహేష్, రాజు గౌడ్, గ్రేవీ యార్డ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం ప్రసాద్ కుమార్ ని కురుమూర్తి జాతరకి ఆహ్వానించిన దేవరకద్ర ఎంఎల్ఏ జీఎంఆర్





తెలంగాణ రాష్ట్రంలో అతి పురాతన ఆలయం పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెంది దేవరకద్ర నియోజకవర్గం లో కొలువైనా కురుమూర్తి స్వామి జాతర ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రత్యేకం. స్వామి వారి అలంకరణ, ఉద్దాలు ప్రఖ్యాతి గాంచిన ఈ జాతరకు రావాలని సభాపతి కలిసి ఆహ్వానించారు దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా జీఎంఆర్ మాట్లాడుతూ గత ఏడాది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం 110 కోట్లతో శంకుస్థాపన చేయగా, ఈ ఏడాది ప్రత్యేక అతిథిగా తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్, సామెల్ కార్తీక్ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి న్యాయం జరగాలంటే నవీన్ యాదవ్ ని గెలిపించాలి......

**- భేరి రామచంద్ర యాదవ్**



జూబ్లీహిల్స్ నియోజకవర్గం రెహ్మత్ నగర్ డివిజన్లో బై ఎలక్షన్స్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,బీర్ల ఐలయ్య తో కలిసి ప్రచారం చేసిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ మరియు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్, అందెల కుమార్ యాదవ్, బీసీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నవీన్ యాదవ్ గెలవాలని బీసీ సంఘాలు మద్దతు తెలిపాయి. ఓటు నోటుకు పడితే మోసం కానీ ఓటు మంచి నాయకుడికి పడితే న్యాయం. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి న్యాయం జరగాలంటే కచ్చితంగా మంచి నాయకుడైన నవీన్ యాదవ్ ని గెలిపించాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ప్రజలను కోరారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందెల కుమార్ యాదవ్, సినిమా అసోసియేషన్ ఆర్టిస్ట్ లక్ష్మీనారాయణ యాదవ్, యాదవ్ సంగం రాజేష్ యాదవ్, ముదిరాజ్ సంఘం గణేష్, గౌడ సంఘం కృష్ణ, నాయి బ్రాహ్మణ సంఘం అశోక్, రజక సంఘం రాము, మేదరి మహేంద్ర సంఘం వెంకటేష్ మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొని నవీన్ యాదవ్ కు మద్దతు తెలిపినారు.

# చలో హైదరాబాద్ కు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు



చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి గారి పైన జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి పని అంజనేయులు మాదిగ ఆధ్వర్యంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో శనివారం రోజు హైదరాబాదులో జరుగుతున్న దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన ర్యాలీ కి ఎమ్మార్పీఎస్ గజ్వేల్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్నిమండలాల నుండి అధిక సంఖ్యలో తరలివెళ్లారు.